## క్లుప్తంగా

### తిప్పేస్వామి నియామకంపై హర్షం



కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

గంగవరం: టీటీడీ పాలక మండలి సభ్యుడిగా మడకశిర ఎమ్మెల్యే, పలమనేరు మాజీ ఎమ్మెల్యే తిప్పేస్వామికి అవకాశం కల్పించడంపై పలమనేరు పట్టణంలో వైఎస్సార్‌సీపీ నేతలు, తిప్పేస్వామి అభిమానులు శనివారం సంబరాలు చేసుకున్నారు. పట్టణంలోని ఏటీఎం సర్కిల్ వద్ద అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. నాయకులు చెంగారెడ్డి, రహీంఖాన్, ప్రహ్లాద, ఎస్టీ నాగరాజు, రమేష్‌రెడ్డి, వీరభద్ర, నవీన్, సుబ్రమణ్యంరెడ్డి, శ్యామ్‌సుందర్, టిఎస్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

### గద్దర్ ఆశయాలను కొనసాగిద్దాం



పుంగనూరులో గద్దర్ సంస్మరణ సభలో శంకరప్ప, రాజు

పుంగనూరు: ప్రజా ఉద్యమకారుడు గద్దర్ ఆశయాలను కొనసాగిద్దామని ఏపీ దళితుల సంక్షేమ సేవా సంఘం అధ్యక్షుడు ఎం.శంకరప్ప కోరారు. స్థానిక అంబేడ్కర్ సర్కిల్‌లో శనివారం గద్దర్ సంస్మరణ సభ నిర్వహించారు. డప్పుకొట్టి గద్దర్ పాటలను ఆలపించారు. శంకరప్ప మాట్లాడుతూ గద్దర్ ప్రజాజీవితంలో బడుగు బలహీన వర్గాలను ఎంతగానో చైతన్య పరిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు రాజు, కృష్ణప్ప, గంగప్ప, కుమార్, చెన్నరాయుడు, రాజశేఖర్, రామ్మూర్తి, బాలాజి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

### నేడు ఉచిత కంటి వైద్యశిబిరం

సదుం: స్థానిక వల్లీ దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో ఆదివారం రోటరీక్లబ్(తిరుపతి) ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్టు సంస్థ ప్రతినిధి లక్ష్మీపతి తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు శిబిరం కొనసాగుతుందన్నారు. ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారిని ఆపరేషన్లకు ఎంపిక చేస్తామని తెలిపారు. గైనకాలజీ వైద్యులు అందుబాటులో ఉంటారన్నారు. రోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### విగ్రహ ప్రతిష్టాపనోత్సవాలు ప్రారంభం

సదుం: మండలంలోని జాండ్రపేటలో ఎల్‌ఐసీ సురేంద్రరెడ్డి దంపతుల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన పార్వతీ సమేత అరుణాచలేశ్వర స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు శనివారం ప్రారంభమయ్యాయి. గ్రామ ప్రదక్షిణ, గంగపూజ, గణపతి పూజ, హోమం, అంకురార్పణ, వాస్తుపూజ, ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాలు నిర్వహించారు. 27న యాగశాల ప్రవేశం, కుంభారాధన, రుద్రహోమం, శాంతి హోమం, కలశ ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట జరుగుతాయన్నారు. కార్యక్రమంలో టీచర్ కుమార్‌రాజు, భాస్కర్, అకులప్ప, పురుషోత్తం, సుబ్రమణ్యం, మణి తదితరులు పాల్గొన్నారు.

### కార్మికులకు వేతనాలు చెల్లించాలి

పుంగనూరు: గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న తమకు వేతనాలు చెల్లించాలని మండల కార్యాలయం వద్ద శనివారం కార్మికులు నిరసన తెలిపారు. కార్మిక సంఘ రాష్ట్ర నాయకుడు వెంకట్రామయ్య ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.

### అర్చన సేవకు రూ.10 వేలు విరాళం



విరాళం అందజేస్తున్న దాతలు

గంగవరం: మండలంలో టీటీడీ అనుబంధలోని కీలపట్ల శ్రీకోనేటిరాయస్వామి ఆలయ అర్చన సేవకు రూ.10వేలు విరాళం శనివారం అందింది. పలమనేరుకు చెందిన రవిచంద్రన్ రూ. 5వేలు, పెద్దపంజాణికి చెందిన వెంకటరమణ రూ. 5వేలు విరాళంగా అందించినట్టు టెంపుల్ ఇన్‌స్పెక్టర్ గజేంద్ర తెలిపారు. అర్చన సేవకు ఈ నగదును వినియోగించాల్సిందిగా దాతలు కోరినట్టు పేర్కొన్నారు.

### 29న మండల సమావేశం

సదుం: మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ ఎల్లప్ప అధ్యక్షతన ఈనెల 29న ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నామని ఎంపీడీఓ వరప్రసాద్ శుక్రవారం తెలిపారు. సమావేశానికి ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరు కావాలని కోరారు.

# చరిత్రలో నిలిచిపోయేలా పాలన



సంక్షేమ బావుటా బుక్‌లెట్ అందిస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ

బైరెడ్డిపల్లె : పార్టీలకతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తూ చరిత్రలో నిలిచిపోయేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని పలమనేరు ఎమ్మెల్యే ఎన్.వెంకటేగౌడ అన్నారు. మండలంలోని గుంతకుర్రపల్లె, కైగల్, మొగిలిపాదలరేవు, కామినేపల్లెలో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. 662 గృహాలను సందర్శించారు. పథకాల లబ్ధిని అంకెలతో సహా వివరిస్తూ సంక్షేమ బావుటా బుక్‌లెట్‌లను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం సాకారం చేసే దిశగా జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించిన సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని తెలిపారు. మారుమూల గ్రామాల్లో సైతం రూ.కోట్లు విలువ చేసే ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాడ్డాయంటే అది జగనన్న చలువేనన్నారు. ప్రతి ఇంటిలో నుంచి గొప్ప ఇంజనీర్ రావాలని, శాస్త్రవేత్త, డాక్టర్లుగా ఎదగాలని జగనన్న ఆకాంక్షిస్తుంటే చంద్రబాబునాయుడు, లోకేష్ మాత్రం ప్రతి ఇంటి నుంచి రౌడీలు రావాలని చెప్పడం, కేసులు ఎక్కువ ఉన్నవారికి పదవులు ఇస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. అపద్దాల్లో చంద్రబాబునాయుడు 420 అయితే, ఆయన కుమారుడు లోకేష్ అంతకు రెట్టింపు 840 అని మండిపడ్డారు. 2014 ఎన్నికల్లో అమలుకు సాధ్యం కాని 610 తప్పుడు హామీలిచ్చి అన్ని వర్గాలను మోసం చేసిన ద్రోహి చంద్రబాబు అని ఆరోపించారు. పేదలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు జగనన్న ప్రభుత్వం నవరత్న సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. అనంతరం గుంతకుర్రపల్లె గ్రామ సిమెంటు రోడ్డును ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప, వైఎస్సార్ సీపీ సంయుక్త కార్యదర్శి దయానందగౌడు, మండల కన్వీనర్ కార్తిక్, వైస్ ఎంపీపీలు నారాయణస్వామి, రూప, సర్పంచులు వెంకటేష్, బాలకృష్ణగౌడు, రాజప్ప, చంద్రమౌళి, దేవేంద్రరెడ్డి ఎంపీటీసీ సభ్యులు నాగరాజ, వినాయకం, వైఎస్సార్‌సీపీ నేతలు వెంకటేష్, జయకుమార్, తబ్రేజ్, కుమార్, శంకర్, రామ్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.



సిమెంటు రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

### కృష్ణాష్టమి వేడుకల పోస్టర్ల ఆవిష్కరణ

వి.కోట: మండలంలోని రామాపురంలో సెప్టెంబర్ 6వ తేదీ నుంచి ప్రబోధ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించే శ్రీకృష్ణాష్టమి వేడుకల ఆహ్వాన పోస్టర్లను ఎమ్మెల్యే వెంకటేగౌడ ఆవిష్కరించారు. శనివారం తోటకనుమ గ్రామంలోని ఎమ్మెల్యే నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో సభ్యులు మాట్లాడుతూ సెప్టెంబర్ 6 నుంచి 14 తేదీ వరకు వేడుకలు జరుగుతాయన్నారు. వేడుకల్లో పాల్గొనాలని ఆహ్వానించారు. సమితి అధ్యక్షుడు అశోక్‌బాబు, సభ్యులు రవి, దిలీప్, హరి.గౌతమ్, ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

# బాధితుడికి ఎమ్మెల్సీ భరత్ పరామర్శ



కాలిపోయిన దుకాణాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ భరత్, నాయకులు

కుప్పం రూరల్: మండలంలోని చెక్కునత్తం పంచాయతీ కాలనూరులో షార్ట్ సర్క్యూట్‌తో దుకాణం కాలిపోయి ఉపాధి కోల్పోయిన మునాఫ్‌ను ఎమ్మెల్సీ భరత్ శనివారం పరామర్శించారు. ప్రమాదంలో రూ.2 లక్షలకు పైగా ఆస్తి నష్టం సంభవించింది. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ భరత్ కాలనూరు చేరుకుని కాలిపోయిన దుకాణాన్ని పరిశీలించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం నుంచి పరిహారం అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఏఎంసీ చైర్మన్ విద్యాసాగర్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మురుగేష్, అస్లాం పాల్గొన్నారు.

### అర్బన్ సీఐగా రాఘవరెడ్డి



సీఐ రాఘవరెడ్డి

పుంగనూరు: పట్టణ సీఐగా రాఘవరెడ్డిని నియమిస్తూ డీఐజీ ఉత్తర్వులు జారీ చేశారు. శనివారం సాయంత్రం ఆయన బాధ్యతలు చేపట్టారు. అనంతపురం జిల్లా నుంచి పదోన్నతిపై సీఐగా పుంగనూరుకు వచ్చారు. ఎస్‌ఐలు, సిబ్బంది సాదర స్వాగతం పలికారు. సీఐ మాట్లాడుతూ పట్టణంలో శాంతిభద్రతలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఎలాంటి సమస్యలు ఎదురైనా పోలీసుల దృష్టికి తీసుకు రావాలన్నారు.

### రెండు ఇళ్లలో చోరీ

కుప్పం: మున్సిపల్ పరిధిలోని అమరావతి కాలనీలో శుక్రవారం రాత్రి దుండగులు రెండు ఇళ్లలో చోరీకి పాల్పడ్డారు. కాలనీకి చెందిన కృష్ణప్ప, షణ్ముగం సొంత పనుల నిమిత్తం రెండు రోజుల క్రితం ఇళ్లకు తాళాలు వేసి వెళ్లారు. శనివారం ఉదయం షణ్ముగం ఇంటికి వచ్చి చూడగా తలుపు తాళాలు పగొలగొట్టి ఉన్నాయి. లోపల పరిశీలించగా కుమారుడి తలనీలాలు, మునీశ్వర స్వామి పూజల కోసం ఇంట్లో ఉంచిన రూ.30 వేల నగదు, 10 గ్రాముల బంగారు, 150 గ్రాములు వెండి వస్తువులు చోరీకి గురైనట్టు గుర్తించాడు. వెంటనే అర్బన్ ఎస్‌ఐ శివకుమార్‌కు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అదేవిధంగా కృష్ణప్ప ఇంటి వద్ద లేకపోవడంతో చోరీకి సంబంధించిన వివరాలు తెలియడం లేదని పోలీసులు తెలిపారు.

# రైతులకు గడ్డికోత యంత్రాల పంపిణీ



చాఫ్‌కట్టర్లు పంపిణీ చేస్తున్న నాయకులు

చిత్తూరు రూరల్: మండలంలోని తాళంబేడులో ఉన్న రైతులకు శనివారం పశుసంవర్ధకశాఖ అధికారులు గడ్డి కోత యంత్రాలు అందజేశారు. సర్పంచ్ అమరనాథ్‌రెడ్డి చేతుల మీదుగా ఈ చాఫ్‌కటర్స్‌ను రైతులకు పంపిణీ చేశారు. చాప్‌కటర్ యూనిట్ ధర రూ.33,970 కాగా ప్రభుత్వం రాయితీ రూ.13,588 అందిస్తోందని పశుసంవర్ధకశాఖ వైద్యాధికారి శివరాజ్ అధికారులు తెలిపారు. మిగిలిన నగదు రూ.20,382 రైతులు భరించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గీతా, వెటర్నరీ అసిస్టెంట్ మునిక్రిష్ణ పాల్గొన్నారు. చింతలగుంట సచివాలయ పరిధిలో కూడా రైతులకు చాఫ్‌కట్టర్స్‌ను అందజేశారు. కార్యక్రమంలో నాయకులు కుమార్, మదన్, సిబ్బంది పాల్గొన్నారు.

### 108లో ప్రసవం



గుడిపాల: మండలంలోని చీలాపల్లెకు చెందిన నిండు గర్భిణి రోజాకు శనివారం సాయంత్రం పురుటు నొప్పులు రావడంతో 108కి కాల్ చేశారు. 108 వాహనంలో రోజాను తీసుకువెళ్తుండగా మార్గమధ్యంలో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్, ఆశావర్కర్ సుప్రియ 108 వాహనంలోనే ప్రసవం చేశారు. రోజా పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. మూడేళ్ల క్రితం పెళ్లి జరిగిందని మొదటి కాన్పులో ఆడబిడ్డ జన్మనిచ్చిందని శనివారం రెండవ బిడ్డకు కాన్పులో మగబిడ్డకు జన్మనిచ్చినట్లు రోజా భర్త చరణ్‌కుమార్ తెలియజేశారు. అనంతరం చిత్తూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

### 28 నుంచి తెప్పోత్సవాలు

కార్వేటినగరం: టీటీడీ ఆధ్వర్యంలో వేణుగోపాల స్వామి తెప్పోత్సవాలు ఈ నెల 28 నుంచి నిర్వహించనున్నట్లు ఆలయ అధికారి సురేష్‌కుమార్ తెలిపారు. ఆలయ ఆవరణలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆలయ అధికారి మాట్లాడుతూ 28వ తేదీ నుంచి 30వ తేదీ వరకు మూడు రోజుల పాటు ఆలయంలో ఉత్సవాలు జరుగుతాయన్నారు. భక్తులు అధికసంఖ్యలో తరలి వచ్చి స్వామివారి కృపకు పాత్రులు కావాలన్నారు.

**కార్యక్రమాలు ఇలా..**

సోమవారం కోదండరామ స్వామివారికి స్నపన తిరుమంజనం, స్వామివారికి తిరువీధి ఉత్సవం ఉంటుందన్నారు. 29వ తేదీ మంగళవారం రుక్మిణీ, సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామివారికి వేదపండితులచే స్నపన తిరుమంజనం, వేణుగోపాలుని తిరువీధి ఉత్సవం ఉంటుందన్నారు.

# చంద్రబాబు,లోకేష్‌పై పోలీసులకు ఫిర్యాదు



ఎస్‌ఐకు ఫిర్యాదు చేస్తున్న వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా సభ్యులు



బైరెడ్డిపల్లెలో ఏఎస్‌ఐ వెంకటేష్‌కు వినతిపత్రం అందిస్తున్న సోషల్ మీడియా కన్వీనర్లు



గుడుపల్లె ఎస్‌ఐ లక్ష్మీకాంత్‌కు ఫిర్యాదు చేస్తున్న వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా సభ్యులు

బైరెడ్డిపల్లె : టీడీపీ కార్యకర్తలను రెచ్చగొట్టే విధంగా పిలుపునిస్తున్న చంద్రబాబు, లోకేష్‌పై చర్యలు తీసుకోవాలని వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా కన్వీనర్లు శనివారం బైరెడ్డిపల్లె పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ యువగళం పాదయాత్రలో నారా లోకేష్ మాట్లాడుతూ కొన్ని చోట్ల ఎవరిపై ఎక్కువ కేసులు ఉన్నాయో వారికి నామినెటెడ్ పోస్టులు ఇస్తామని కార్యకర్తలను రెచ్చగొట్టే విధంగా ప్రసంగించడంతో ప్రశాంతంగా ఉన్న చోట్ల అల్లర్లు మొదలవుతున్నాయన్నారు. రాజకీయ సభల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని ఉద్దేశించి తీవ్ర పదజాలంతో దూషిస్తూ అల్లరి మూకలను రెచ్చగొట్టుతున్న చంద్రబాబుపై కూడా చర్యలు తీసుకోవాలని కోరారు.

గంగవరం: టీడీపీ శ్రేణులను అల్లర్లకు ప్రేరేపిస్తూ శాంతిభద్రతలు విఘాతం కలిగించేలా పిలుపునిస్తున్న చంద్రబాబు, లోకేష్‌పై కేసు నమోదు చేయాలని వైఎస్సార్‌సీపీ సోషల్‌మీడియా సభ్యులు డిమాండ్ కోరారు. ఈ మేరకు శనివారం పలమనేరు పీఎస్‌లో ఎస్‌ఐ సుబ్బారెడ్డికి ఫిర్యాదు చేశా రు. వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ, టీడీపీ కార్యకర్తలను రెచ్చగొట్టి అల్లర్లకు ప్రేరేపిస్తున్న చంద్రబాబు, లోకేష్‌పై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. యువగళం పాదయాత్రలో లోకేష్ ఎవరిపై ఎక్కువ కేసులు ఉంటాయో వారికి నామినేటడ్ పదవులు ఇస్తామని అల్లర్లకు ప్రేరేపించడం శాంతి భద్రతలకు విఘాతం ఏర్పడే ప్రమాదం ఉందని తెలిపారు. తంబళ్లపల్లె, పుంగునూరు, మాచర్ల నియోజకవర్గాల్లో చంద్రబాబు పిలుపుతోనే టీడీపీ కార్యకర్తలు గొడవలు, అల్లర్లు, పోలీసులపై దాడులు చేశారని పేర్కొన్నారు. చంద్రబాబు, లోకేష్‌పై కేసు నమోదు చేయాలని కోరారు. వైఎస్సార్ సీపీ పలమనేరు సోషల్ మీడియా కన్వీనర్ ప్రసాద్‌రెడ్డి, సభ్యులు నరేష్, కిరణ్, ముజ్జు, హరి, లోకేష్, చందు, తదితరులు పాల్గొన్నారు.

గంగవరం: అల్లర్లకు రెచ్చగొట్టేలా పార్టీశ్రేణులకు పిలుపునిస్తున్న చంద్రబాబునాయుడు, లోకేష్‌పై చర్యలు తీసుకోవాలంటూ శనివారం గంగవరం వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా సభ్యులు స్థానిక ఎస్‌ఐ ప్రతాప్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. టీడీపీ కార్యక్రమాలు, సభల్లో ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ, టీడీపీ శ్రేణులను రెచ్చగొట్టి అల్లర్లు సృష్టించేలా పిలుపునిస్తున్న చంద్రబాబు, లోకేష్‌పై కేసు నమోదు చేయాలని కోరారు.



గంగవరం: ఎస్‌ఐకు ఫిర్యాదు చేస్తున్న నాయకులు

గుడుపల్లె: అల్లర్లకు ప్రేరేపిస్తున్న టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు, లోకేష్, అచ్చెన్నాయుడుపై చర్యలు తీసుకోవాలంటూ వైఎస్సార్ సీపీ సోషల్ మీడియా సభ్యులు గణేష్ సుబ్రమణ్యం, సోముశేఖర్, సతీష్, వినోద్ శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు తమ ప్రసంగాల్లో యువతను రచ్చగొట్టి అల్లర్లు జరిగేలా ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. దీంతో గ్రామాల్లో శాంతిభద్రతలు నశిస్తున్నాయని, కొంతమంది టీడీపీ నాయకులు, కార్యకర్తలు గొడ వలకు దిగుతున్నారని తెలిపారు. వారిపై కేసులు నమోదు చేసి శాంతిభద్రతలను కాపాడాలని కోరారు.

# రాయితీ ఉలవల పంపిణీ



శాంతిపురం: విత్తనాల పంపిణీ



ఉలవలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ భాస్కర్‌రెడ్డి

శాంతిపురం: సకాలంలో వర్షాలు లేక రైతులు బీడుగా వదిలేసిన భూముల్లో సాగు కోసం ప్రభుత్వం 80 శాతం రాయితీతో ఉలవలు అందజేస్తోంది. శనివారం శాంతిపురం మండలం అబకలదొడ్డిలో విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీపీ వసుంధర, జెడ్పీటీసీ శ్రీనివాసులు ప్రారంభించారు. 10 కిలోల ఉలవలను రూ.216లకు విక్రయిస్తున్నట్టు మండల వ్యవసాయాధికారి అప్పోజీ తెలిపారు. గతంలో ఖరీఫ్ సీజన్‌లో వేరుశనగ సాగు చేయని పొలాల సర్వే నంబర్లకు మాత్రమే రైతులు ఉలవలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బుల్లెట్ దండపాణి, వైస్ ఎంపీపీ పట్టాభి, కో ఆప్షన్ సభ్యుడు నిసార్, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు గజ్జల రమేష్, నాయకులు మురుగేష్, చిన్నప్ప, పద్మనాభం, సోమారెడ్డి, వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

**సకాలంలో రైతులకు విత్తనాలు**

పుంగనూరు: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుంచి రైతులకు సకాలంలో విత్తనాలు సబ్సిడీ ధరలపై పంపిణీ చేస్తున్నట్లు ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని భీమగానిపల్లె ఆర్‌బీకేలో శనివారం సబ్సిడీ ధరలపై రైతులకు ఉలవల పంపిణీ కార్యక్రమాన్ని ఏఎంసీ చైర్మన్ అమరనాథరెడ్డి, పీకేఎం ఉడా చైర్మన్ వెంకటరెడ్డి యాదవ్‌తో కలసి ప్రారంభించారు. ఎంపీపీ మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన రైతులకు తగిన మేరకు ఉలవలు పంపిణీ చేస్తున్నామన్నారు. 10 కిలోల ఉలవలను రూ.216లకు విక్రయిస్తున్నట్టు తెలిపారు. రైతు భరోసా కేంద్రాల్లో ఎమ్మార్పీకే ఎరువుల పంపిణీకి సిద్ధం చేసినట్లు తెలిపారు. రైతుల అవసరాలను గుర్తించి అన్ని విధా లా ఆదుకుంటున్న వైఎస్సార్ సీపీని రానున్న ఎన్ని కల్లో ఆదరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఏఎంసీ మాజీ చైర్మన్ నాగరాజారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు జయరామిరెడ్డి, రమణ, ఏఈవో జయంతి పాల్గొన్నారు.

# సమష్టి కృషితోనే అభివృద్ధి సాధ్యం

సోమల: అధికారులు, ప్రజాప్రతినిధుల సమష్టి కృషితోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపీపీ ఈశ్వరయ్య అన్నారు. ఎంపీపీ అధ్యక్షతన శనివారం మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఇటీవల మండల కేంద్ర పంచాయతీ సమీపంలో పాఠశాల తనిఖీకి ఎంపీపీతో కలిసి వెళ్లగా, తమరెవరో తెలియదని ఉపాధ్యాయులు అనడం ఆశ్చర్యం వేసిందని వైస్‌ఎంపీపీ ప్రభాకర ఎంఈఓ శ్రీరాములును నిలదీశారు. ప్రజా ప్రతినిధులు ఎవరో కూడా తెలియకపోవడం దారుణమని అన్నారు. స్వాతంత్ర్య వేడుకలకు స్థానిక ప్రజాప్రతినిధులకు ఆహ్వానం లేకపోవడం విచారకరమన్నారు. మండల స్థాయిలో జరిగే కార్యక్రమాలను ఎంపీటీసీ సభ్యులను ఆహ్వానించాలని కోరారు. పాదలగుంటపల్లె, ఇరికిపెంట ఎంపీటీసీలు నాగభూషణంరెడ్డి, వేముల హరినాథ్, నంజంపేట సర్పంచ్ వెంకటరెడ్డి మాట్లాడుతూ, పాఠశాల నిర్వహణకు వచ్చే నిధులు వేటి కోసం ఖర్చు చేస్తున్నారో సభకు తెలపాలన్నారు. తనకు తెలియదని ఎంఈఓ సమాధానం చెప్పడంతో సభలో కొద్దిసేపు గందరగోళ పరిస్థితి నెలకొంది. అనంతరం శాఖల వారీగా అధికారులు వారి అభివృద్ధిని వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నాగరాజ, సింగిల్ విండో చైర్మన్ డాక్టర్ వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ అరుణమ్మ, వైస్ ఎంపీపీ సయ్యద్ బాషా పాల్గొన్నారు.

### 30 నుంచి మున్సిపాలిటీలో గడప గడపకూ మన ప్రభుత్వం



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ సుధీర్

కుప్పం: మున్సిపల్ పరిధిలో ఈ నెల 30 తేదీ నుంచి సెప్టెంబర్ 11 వరకు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు చైర్మన్ డాక్టర్ సుధీర్ తెలిపారు. ఆయన శనివారం మండల పరిషత్ కార్యాలయంలో వలంటీర్లు, సచివాలయ సిబ్బందితో సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ భరత్ మున్సిపాలిటీలోని 25 వార్డుల్లోని ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజల సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి గురించి తెలుసుకుంటారని పేర్కొన్నారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకుని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ విద్యాసాగర్, వైఎస్సార్ సీపీ కుప్పం మున్సిపల్ రాజకీయ పరిశీలకులు నరేష్‌కుమార్ రెడ్డి, కార్మిక నాయకులు రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాల్లో శ్రావణ మాస పూజలు



పుంగనూరు శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక అలంకరణ



ఏడూరు శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో విశేషాలంకరణ

పుంగనూరు: శ్రావణ శనివారం సందర్భంగా శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీవారితో పాటు అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలకు శనివారం ప్రత్యేకంగా పూజలు చేసి అలంకరించారు. మండలంలోని ఏడూరు గ్రామంలో వెలసిన శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. ఈ సందర్భంగా హోమాలు నిర్వహించారు. భక్తుల గోవిందనామస్మరణలతో ఆలయాలు మార్మోగాయి.

కుప్పం: శ్రావణ మాసం రెండో శనివారం సందర్భంగా కుప్పం పట్టణంలోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అలాగే సామగుట్టపల్లి ఆంజనేయ స్వామి, బేటరాయ స్వామి, గుత్తార్లపల్లి తిమ్మరాయ స్వామి, లక్ష్మీపురం వరదరాజులు స్వామి దేవాలయాల్లో స్వామి, అమ్మవార్లను విశేషంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు.

# చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



సదస్సులో ప్రసంగిస్తున్న న్యాయమూర్తి సింధు, పక్కన హెచ్‌ఎం రుద్రాణి

పుంగనూరు: విద్యార్థులు సమాజంలోని చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి సింధు అన్నారు. పట్టణంలోని జెడ్పీ బాలికల హైస్కూల్లో శనివారం హెచ్‌ఎం రుద్రాణితో కలసి న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. న్యాయమూర్తి మాట్లాడుతూ బాలికలు పోక్సో, బాల్యవివాహాలు, విద్యాహక్కు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. బాల్య వివాహాల అనర్థాలను తల్లిదండ్రులు తెలుసుకోవాలని, బాల్య వివాహాలు నేరమని తెలిపారు. పేదలకు న్యాయసేవాధికార సంస్థ ద్వారా న్యాయవాదులను నియమించి, కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. బాలికలు, యువతులు సమస్యలను తల్లిదండ్రులకు తెలియ జేసి, అధికారుల దృష్టికి తీసుకు రావాలని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. మహిళా రక్షణ చట్టాలను తెలుసుకుంటే ఎలాంటి సమస్యలనైనా ఎదుర్కోవచ్చని పేర్కొన్నారు.

# ఆలయాలపై దుష్ప్రచారం తగదు

చౌడేపల్లె: పురాతన ఆలయాల అభివృద్ధికి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి చొరవతో కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుంటే దుష్ప్రచారం చేయడం తగదని చౌడేపల్లె సర్పంచ్ వరుణ్ భరత్ తెలిపారు. ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ ఓ పత్రికలో ఆలయాల అభివృద్ధిపై అసత్య వార్త ప్రచురితం కావడాన్ని ఖండించారు. ఈ సంఘటనపై మీడియా సమావేశం నిర్వహించారు. ఆగమ శాస్త్రాల ప్రకారం శ్రీఅభీష్టద మృత్యుంజయేశ్వరస్వామి ఆలయం, వేణుగోపాల స్వామి ఆలయంలో దేవదాయశాఖ అనుమతితో, మాస్టర్ ప్లాన్ రూపొందించి, తద్వారా సుమారు రూ.3.65 కోట్లతో రెండు ఆలయాలను పునర్నిర్మించినట్లు గుర్తుచేశారు. మంత్రి చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేక ఎల్లో మీడియాను అడ్డుపెట్టుకొని ఆరోపణలు చేయడం తగదని హితవుపలికారు.